www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
సోమవారం 11, నవంబర్ 2025
పేజీలు 4



# నవీన్ యాదవ్ అన్నను భారీ మెజార్టీతో గెలిపించండి

మీ తరపున నవీన్ అన్న నేను కొట్లాడుతాం: పాలకుర్తి ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్వినిరెడ్డి పిలుపు

పూర్తి వివరాలు 2వ పేజీలో..



# సేవా పథం.. సామాజిక చైతన్యం..




- సామాజిక సేవే పరమావధిగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు
- ఉత్సాహంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ క్యాంపు
- సామాజిక చైతన్యం తీసుకువచ్చేలా కార్యక్రమాలు

2







# నవీన్ యాదవ్ అన్నను భారీ మెజార్టీతో గెలిపించండి

**జూబ్లీహిల్స్, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్9:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో చివరి రోజు కాంగ్రెస్ పార్టీ శక్తిని ఆవిష్కరిం చింది. ప్రచార యుద్ధంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బోరబండ డివిజన్ లో భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి సీతక్క హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్వినిరెడ్డి పెద్దఎత్తున కార్యకర్తలను సమీకరించి ఉత్సాహవంతమైన ప్రచార వాతావరణాన్ని సృష్టించారు. పార్టీ ఆదేశానుసారం గత 20రోజులుగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి బోరబండ ప్రాంతాన్ని తన సొంత నియోజకవర్గంలా భావించి, ప్రతి రోజూ ప్రజలతో మమేకమవుతూ ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ గెలుపు కోసం నిరంతరం కృషి చేశారు. పగలు రాత్రి తేడా లేకుండా ప్రజల మధ్య తిరిగి, పార్టీ బూత్ స్థాయిలో సన్నద్ధతను సమీక్షించి నాయకులకు దిశానిర్దేశం చేశారు 20 రోజులు నన్ను సొంత బిడ్డల చూసుకున్నారు, నేను ఏ ఇంటికి వెళ్లిన నన్ను ఆప్యాయంగా పలకరించారు, మన బోరా బండలో నవీన్ అన్నకి అత్యధిక మెజారిటీ అందిస్తే మీ తరపున నేను కొట్లాడుతా, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వీని రెడ్డి మాట్లాడుతూ గత ఇరవై రోజులుగా నేను బోరబండ ప్రాంతంలో ఉన్నాను. ఇక్కడి ప్రజలు కాంగ్రెస్ పట్ల చూపుతున్న విశ్వాసం మాకు నూతనోత్సాహం ఇచ్చింది. జూబ్లీ హిల్స్ ప్రజలు నవీన్ యాదవ్ ఘనవిజయం సాధింపజేయడానికి సిద్ధంగా ఉన్నారు. నవీన్ అన్న గెలుపును ఇక ఎవరూ ఆపలేరు, అని నిశ్చయంగా తెలిపారు. రాష్ట్ర మంత్రి సీతక్క మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజేత అవుతారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమం కొనసాగాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలి, అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళా సంఘాలు, యువజన నాయకులు పాల్గొన్నారు. నినాదాలతో బోరబండ వీధులు మారుమోగాయి. ప్రచార చివరి రోజున జరిగిన ఈ ర్యాలీ జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ బలాన్ని మరోసారి ప్రదర్శించింది..



---

# సేవా పథం.. సామాజిక చైతన్యం..

- సామాజిక సేవే పరమావధిగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు
- ఉత్సాహంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ క్యాంపు
- సామాజిక చైతన్యం తీసుకువచ్చేలా కార్యక్రమాలు

**తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-నవంబర్9:**

స్వచ్ఛంద సమాజ సేవ ద్వారా విద్యార్థి వ్యక్తిత్వ స్వభావాన్ని అభివృద్ధి చేయడం కోసం భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కళాశాలల విద్యార్థులకు జాతీయ సేవా పథకం అమలు చేస్తున్నారు. సేవ ద్వారా విద్య అందించాలనేది పథక లక్ష్యం.నాట్ మీ బట్ యూ (నా కోసం కాదు, నీ కోసమే) అనే నినాదంతో ఎన్ఎస్ఎస్ కొనసాగుతోంది. దానిలో భాగంగా తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1, యూనిట్-2ల ఆధ్వర్యంలో మండలంలోని చెర్లపాలెం గ్రామంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరం విజయవంతంగా కొనసాగుతోంది. ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వాల్యా నాయక్, డాక్టర్ సుజాతల పర్యవేక్షణలో శిబిరం విద్యార్థుల్లో సేవా దృక్పథాన్ని అలవర్చేందుకు దోహదపడుతోంది.

### చైతన్యం తెచ్చేలా చెర్లపాలెం క్యాంపు..

జాతీయ సేవా పథకం క్యాంపులో




భాగంగా మండలంలోని చెర్లపాలెం గ్రామాన్ని ఎంపిక చేసి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ గ్రామం మండలంలోని అత్యంత ప్రాముఖ్యత కలిగిన గ్రామంగా పేరుగాంచింది. ఈ గ్రామంలో చైతన్యం కలిగిన వ్యక్తులు, విద్యాధికులు, సామాజిక స్పృహ కలిగిన వ్యక్తులు తారసపడతారు. అలాంటి గ్రామంలో క్యాంపు నిర్వహిస్తే విద్యార్థులకు మంచి అనుభవం వస్తుందనే ఉద్దేశంతో చెర్లపాలెంను ఎంచుకున్నారు. గ్రామంలో ఏడు రోజుల పాటు ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ఆ శిబిరాల్లో ప్రతిభ కనపర్చిన విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా జాతీయ సమైక్యత, జాతీయ సాహస శిబిరాలకు ఎంపిక చేసేందుకు ఎన్ఎస్ఎస్ అధికారులు సన్నద్ధమయ్యారు.క్యాంపులో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించడంతో పాటు వివిధ కళాశాలల్లో,ప్రఖ్యాత విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందేందుకు ఈ సర్టిఫికెట్లు కీలకంగా మారనున్నాయి.

### గ్రామంలో సమస్యలు తెలుసుకొని.

ప్రత్యేక శిబిరంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) రెండు యూనిట్లకు చెందిన 100 మంది వాలంటీర్లు చెర్లపాలెంలో జరిగిన శిబిరంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఏడు రోజులపాటు ఒక్కో రోజు ఒక్కో కార్యక్రమంతో ప్రజలను చైతన్య పరుస్తున్నారు. గ్రామంలోని పలు కాలనీలలో చెత్తాచెదారం వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. పలు సామాజిక రుగ్మతలపై గ్రామంలో ప్రజలను చైతన్యం చేశారు. పలు అంశాలపై ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల తలెత్తే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఉదయం సాయంత్రం వేళల్లో స్థానిక ప్రజలకు మూఢనమ్మకాలు, క్షుద్ర పూజలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు, మూఢ నమ్మకాల వల్ల కలిగే నష్టాలు, డ్రగ్స్ మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాలు, త్రాగు నీరు, వైద్య సేవలు, అధికంగా ప్రబలుతున్న వ్యాధులు తదితర అంశాలపై సర్వే నిర్వహించారు. నిరక్షరాస్యులను గుర్తించి చదువుకునేలా ప్రోత్సహించారు. ఏడు రోజులపాటు విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ అధికారులు భోజనం, వసతి, ఇతర మౌలిక సౌకర్యాలు కల్పించారు.

### మంచి అవగాహన కలిగింది: ఎం.మనీషా (బీజెడ్‌సీ, సెకండియర్ విద్యార్థిని)



జాతీయ సేవా పథకం ద్వారా ఇలా సేవలు చేయవచ్చనేది ఈ శిబిరంలో పాల్గొ నడం వల్ల తెలిసింది. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునే అవకాశం ఏర్పడింది. వారం రోజుల పాటు ప్రత్యేక శిబిరంలో పాల్గొనడం వల్ల వ్యక్తిగత క్రమశిక్షణ,వ్యక్తిత్వ వికాసం, సేవాభావంపై అవగాహన ఏర్పడింది.

### కొత్త అంశాలు నేర్చుకున్నాం: కె.శ్రీకాంత్ (బీఏ సెకండియర్ విద్యార్థి)



ఎన్ఎస్ఎస్ క్యాంపులో పాల్గొనడం ఎంతో ఆనందాన్నిచ్చింది. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు వాల్యా, సుజాత లు అనేక అంశాలపై దిశ నిర్దేశం చేశారు.ఈ క్యాంపు ద్వారా ఒక విద్యార్థిగా అనేక అంశాలు తెలుసుకునేందుకు అవకాశం కలిగింది.ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గా క్యాంపులో పాల్గొనడం గర్వకారణంగా భావిస్తున్నా.

### క్యాంపులతో విద్యార్థులకు ఉపయోగం: డాక్టర్ వాల్యా నాయక్ (ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్)



విద్యార్థుల కు ఈ దశలో ఎన్ఎస్ఎస్ క్యాంపులు నిర్వహించడం వల్ల వారికి సామాజిక అంశాల పట్ల అవగాహన పెరుగుతుంది. విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు పెంపొందు తాయి.క్యాంపులో భాగంగా వారం రోజుల పాటు విద్యార్థులు వివిధ అంశాలపై అవగాహన పొందుతున్నారు. ఉదయం సాయం, సమయంలో పరిశుభ్రత, స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టడంతో పాటు డ్రగ్స్ మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుండే సామాజిక స్పృహ పెంపొందడానికి క్యాంపు దోహదపడింది.

### సేవా దృక్పథం అలవడుతుంది: డాక్టర్ సుజాత (ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్)



విద్యార్థులు సమాజ సేవ చేస్తూనే తమ భవితకు బాటలు వేసుకుంటారు. సేవా దృక్పథంతో పాటు వ్యక్తిగత నైపుణ్యాలు అభి వృద్ధి చెందడానికి ఈ శిబిరాలు దోహ దపడతాయి. ప్రతి భ కనబరిచే వారిని జాతీయ సమైక్యత శిబిరాలు, రిపబ్లిక్ డే పరేడ్, సాహస శిక్షణ కార్యక్రమాలకు పంపుతాం.

# పేదలు ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి




**-ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి టి. కార్తీక్ రెడ్డి**

**-వనపర్తిలో ఘనంగా న్యాయ సేవా దినోత్సవం**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అందించే ఉచిత న్యాయ సేవలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి టి.కార్తీక్ రెడ్డి అన్నారు. ఆదివారం జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి రజిని ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు, అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాయమూర్తి కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆవిర్భావం, జాతీయ న్యాయ సేవాధికార చట్టం 1987 పై అవగాహన కల్పించారు. ప్రజలందరూ ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

న్యాయం ప్రతి పౌరునికి అందుబాటులో ఉండేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అనంతరం కోర్టు ప్రాంగణం నుంచి బస్టాండ్ వరకు నిర్వహించిన ర్యాలీలో ప్రజల్లో న్యాయ అవగాహన పెంపొందించేలా సందేశాలు ఇచ్చారు. జిల్లా కళా సాంస్కృతిక బృందం పాటల రూపంలో నల్సా చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో

డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రఘు, శ్రీదేవి ఎన్జీవోలు సఖి సెంటర్ సభ్యులు రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ చిన్నమ థామస్ తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

వరంగల్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 09



లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి క్లబ్ అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ హంటర్ రోడ్డులోని ముంపు ప్రాంతానికి గురైన బిఆర్ నగర్ కాలనీకి చెందిన వరద బాధితులకు రూ. 38 వేల విలువగల బియ్యం, నిత్యవసర సరుకులు,చీరలు, టవల్స్, దుప్పట్లు, జ్యూట్ బ్యాగ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, డిసిటి లయన్ చల్లా రఘునాథ రెడ్డి, డిసిఎస్ఎస్ లయన్ మార్గం ప్రభాకర్



లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం వల్ల కలిగే ఇలాంటి నష్టాలు చాలా బాధాకరమని,కానీ అవి మన చేతుల్లో లేనివి కాబట్టి ధైర్యంగా ముందుకు అడుగు వేస్తూ జీవన విధానాన్ని కొనసాగించాలని తెలియజేశారు. సిడబ్ల్యూసి చైర్ పర్సన్ లయన్ డాక్టర్ ఎస్. నాగవాణి బాధిత కుటుంబాల మహిళలకు కుట్టు మిషన్ మరియు మగ్గం వర్క్ లాంటివి నేర్పించే ప్రయత్నం చేస్తానని,అందుకు రఘునాథ రెడ్డి ,మార్గం ప్రభాకర్ సహకరిస్తానని తెలిపారు. బాధితులు మాట్లాడుతూ పూట తినడానికి తిండి లేని పరిస్థితిలో మాకు సహాయం చేయడం ఆనందంగా ఉందని, సహాయం చేసిన సేవా తరుణి ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ క్యాబినెట్ మెంబర్ లయన్ డాక్టర్ ఎస్ నాగవాణి, ట్రెజరర్ లయన్ వేముల మంజుల, లయన్ ఉమా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారత్ పాన్ మహల్ పాన్ షాప్‌ను ప్రారంభించిన చింత సాయినాథ్

ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్. 9.



సంగారెడ్డి గౌరవ శాసనసభ్యులు శ్రీ చింతా ప్రభాకర్ తనయులు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు గౌరవ శ్రీచింతా సాయినాథ్. సదాశివపేట్ మండలం కంభాలపల్లి గ్రామ శివారులో భారత్ పెట్రోల్ బంక్ ముందు అదే గ్రామానికి చెందిన యువకులు ఆసీఫ్, ఆరీఫ్ అన్నదమ్ములు పాన్ షాప్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిది చింతా సాయినాథ్ విచ్చేసి ప్రారంభించారు. చింత సాయినాథ్ అభినందించి వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలని కోరడం జరిగనది.ఇట్టి కార్యక్రమంలో సదాశివపేట మండల బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు పెద్దగొల్ల అంజనేయిలు , ప్రధాన కార్యదర్శి ఆరీఫోద్దీన్ , కంభాలపల్లి తాజా మాజీ సర్పంచ్ శ్రీహరి, ఉపసర్పంచులు సుభాష్ జానిమియా వార్డ్ మెంబర్లు , షఫీ, మాజీ ఎస్ యం సి చైర్మెన్ శేఖర్, నాయకులు శ్రీశైలం, వీరయ్య, జంగయ్య, జలీల్, మహేష్, యాదయ్య%ు%, చిన్న, నాని, ఖలీల్,, సద్దాం, సంతోష్,శేఖర్, కమ్రుద్దీన్, జమీర్, ఫయాజ్, గౌస్, అఖిల్, రవి, రామయ్య, మైబెల్లి తదితరులు పాల్గొన్నారు..



# కార్తీకమాస సామూహిక సత్యనారాయణ వ్రతాలు

తొర్రూర్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 09

కార్తీక మాసాన్ని పురస్కరించుకొని వాసవి మాత దేవాలయం ఆధ్వర్యంలో పట్టణంలోని తొర్రూర్ మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి ఉసిరి తోట వద్ద సామూహిక సత్యనారాయణ వ్రతాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు చాలువది సత్యనారాయణ మాట్లాడుతూ వాసవి మాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్తిక మాసాన్ని పురస్కరించుకొని 200వాసవి మాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్తిక మాసాన్ని పురస్కరించుకొని 250 మంది జంటలతో మంది జంటలతో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని అత్యంత వైభవ్వేత్తంగా వేద పండితులచే నిర్వహించడం జరిగింది అన్నారు అనంతరం 1500 మందికి సామూహిక అన్నదాన కార్యక్రమాన్ని దాతల సహకారంతో చేపట్టడం జరిగిందని తెలిపారు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు చిదురాలనవీన్ కుమార్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొద్దుటూరి గౌరీ శంకర్, వాసవి క్లబ్ అధ్యక్షుడు చిదురాల నవీన్ కుమార్, బిజ్జాల అనిల్ కుమార్, ఉప్పల నాగేశ్వరరావు, శ్రీనివాస్ రాము, రాంబాబు శంకర్ వెంకటేశ్వర్లు, చాంబర్ అధ్యక్షుడు మచ్చ సురేష్, ప్రతాపం వెంకటేశ్వర్లు,

# యాదవ సంఘం అధ్యక్షుడిగా గజ్జి దర్గయ్య విజయం

**భారీ మెజారిటీతో గెలుపు గ్రామంలో విజయోత్సవాలు**

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 09



తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామంలోని శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్ష ఎన్నికల్లో గజ్జి దర్గయ్య ఘన విజయం సాధించారు. భారీ మెజారిటీతో గెలుపొందిన దర్గయ్య విజయం గ్రామంలో ఆనందోత్సాహాల వాతావరణం నెలకొంది. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సవ్యంగా పూర్తయింది. ఫలితాలు వెలువడగానే గ్రామంలోని యువత, నాయకులు, సంఘ పెద్దలు మేళతాళాలతో విజయోత్సవాలు నిర్వహించారు. పూలమాలలతో దర్గయ్య ని ఘనంగా సత్కరించారు. తదనంతరం నిర్వహించిన సభలో మాట్లాడిన నాయకులు, దర్గయ్య రి నిష్పక్షపాత సేవా ధోరణి, సంఘాభివృద్ధిపట్ల అంకితభావం, యువతకు ఇచ్చిన ప్రాధాన్యత ఈ విజయానికి మూలకారణమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గజ్జి దర్గయ్య మాట్లాడుతూ...సంఘాభివృద్ధి, యువత ప్రోత్సాహం, గ్రామ ఐక్యత ఇవే నా ప్రాధాన్యతలు. నాపై నమ్మకం ఉంచిన ప్రతి సభ్యునికి హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ బాధ్యతను పూర్తి నిబద్ధతతో నిర్వర్తిస్తాను అన్నారు.దర్గయ్య విజయంతో చర్లపాలెం గ్రామం ఉత్సాహభరితంగా మారింది.



## కార్తీక మాస వనభోజనాల కరపత్రాన్ని సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం కార్యాలయంలో ఆవిష్కరణ

**ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్. 9**

సంగారెడ్డి పట్టణ పద్మశాలి సంఘం, సంగారెడ్డి జిల్లా మహిళా విభాగం 15-11-2025 శనివారం నాడు నిర్వహిస్తున్న కార్తీక మాస వనభోజనాలు కరపత్రాన్ని సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం కార్యాలయంలో జిల్లా గౌరవ అధ్యక్షులు గొంట్యాల పండరి,జిల్లా అధ్యక్షులు కొప్పెరి వెంకట హరిహర కిషన్ ఆవిష్కరించారు. పట్టణ అధ్యక్షులు గజేంద్రుల కృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో వివాహ పరిచయ వేదిక వివిధ రకాల ఆటల పోటీలు వినోద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల కార్యవర్గాలను, సంగారెడ్డి జిల్లా కుల బాంధవులను అందరిని ఆహ్వానిస్తున్నట్టు ఈ పత్రికా ప్రకటననే కుల బాంధవులందరికీ ఆహ్వానంగా భావించి ఇట్టి కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

జిల్లా మహిళా అధ్యక్షురాలు గంజి మంజులత మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మహిళలకు వివిధ రకాల ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నందున మహిళల అధిక సంఖ్యలో పాల్గొని బహుమతులు గెలుచుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య సలహాదారు యాగ్ని మురళి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క రాఘవులు, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సూదం నిర్మల, పట్టణ గౌరవాధ్యక్షులు కూచి దుర్గయ్య పట్టణ ప్రధాన కార్యదర్శి కలివేముల సత్యనారాయణ కోశాధికారి ఇమ్మడి శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు,ఏలూరి శివశంకర్, రాజేంద్రప్రసాద్, పొన్న శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ బ్రహ్మంచారి దంపతులకు సిల్వర్ జూబ్లీ శుభాకాంక్షలు

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**





వనపర్తి జిల్లా కేంద్రంలోని 14వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి ఆదివారం సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ప్రముఖ వ్యాపారవేత్త ఎస్ ఎల్ ఎన్ రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాపర్ల రామ్ రెడ్డి, జర్నలిస్ట్ శ్రీనివాస్ యాదవ్ లు ఆయన నివాసానికి వెళ్లి శారద బ్రహ్మచారి దంపతులకు శాలువాలు కప్పి కేక్ కోసి వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బ్రహ్మం చారి కుమారుడు శ్రీకాంత్ ఆచారి పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న పూర్వ విద్యార్థులు

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 09**



ఆదివారం మండల కేంద్రంలోని పోచారం గ్రామంలో మానవత్వం చాటుకున్న పూర్వ విద్యార్థులు 1997-98 పదో తరగతి బ్యాచ్ కు చెందిన స్నేహితులు వారంతా చిన్ననాటి మిత్రులు, అంతా కలిసి మెలిసి చదువుకున్నారు. పెరిగి పెద్దయ్యాక, ఎవరికి వారు జీవితాలలో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదువుకున్న చిన్ననాటి మిత్రుడు మృతి చెందాడని తెలుసుకునిహొచలించిపోయారు. ఎలాగైనా స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పంతో, బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపారు. తమకు చేతనైన సాయాన్ని చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు సేకరించిన నగదు మొత్తాన్ని స్నేహితుడి భార్యకు అందజేశారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని పోచారం శివారు భద్రు తండాకు చెందిన ధరావత్ సోమాని (41) ఇటీవల గడ్డి మందు తాగి మృతి చెందాడు. 1997-98 పదో తరగతి బ్యాచ్ కు చెందిన స్నేహితులు కలిసి రూ. 21 వేలు స్నేహితుడి భార్య అనిత, కుమారుడు వేణు కు అందజేశారు. స్నేహితుడితో ఉన్న జ్ఞాపకాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో కొమరమల్లు, సంపత్, రాము, సోమన్న, శ్రీనివాస చారి, లక్ష్మణ్, మేనక, రోజా, లలిత, కళ్యాణి, నాగమణి, ఉదయ్, కుమార్, నరేష్, రమేష్, చంద్రశేఖర్, శ్రీను, సతీష్, శ్రీను, మురళి, సుధాకర్, రమేష్, రామకృష్ణ, గోపాల్, స్వామి, ఎర్రన్న, మహేందర్ పాల్గొన్నారు.

# కన్నుల పండువగా కార్తీకమాస వనభోజనాలు





**ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్ 9**

కార్తీక మాసం పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా వీరాశైవ లింగయత్ సమాజం ఆధ్వర్యంలో లోక కళ్యాణర్థమై సార్వజనిక పాదయాత్ర కార్తీక మాస వనభోజనాలు కార్యక్రమం శ్రీ కోటి బిల్వ లింగేశ్వర క్షేత్రం, జంగమయ్య గుట్ట తంగడపల్లి గ్రామంలో కన్నుల పండువగా జరిగింది. ఉదయం 9 గంటలకు బసవేశ్వర మందిరం సధశివాపేట నుండి పాదయాత్ర మొదలుకొని సూరారం క్రాస్ రోడ్ మీదుగా జంగమయ్య గుట్ట, తంగడపల్లి వరకు కోలాటం, శ్రీ తుల్జా భవాని భజన మండలి ద్వారా మహిళలు బతుకమ్మ ఆడుకుంటూ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజ్య గురువులు శివయోగి శివచర్య మహారాజ్, అవధూత గిరి మహారాజ్ బర్ధిపూర్, డాక్టర్ బసవలింగ అవధూత మల్లన్న గుట్ట, గారు పాల్గొని ఆశీర్వచనలు ఇచ్చారు. అనంతరం జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ మాట్లాడుతూ వీరాశైవ లింగాయత్ సమాజం ఐక్యంగా ముందుకు వెళ్లాలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం వలన మనశాతి కలుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వచ్చిన హిందూ బంధువులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతా సాయి, శివరాజ్ పాటిల్, బిజెపి నాయకులు కొవ్వ సంగమేశ్వర్, క్రమశిక్షణ కమిటీ సభ్యులు అడికె జగదీశ్వర్, మల్లికార్జున్ పాటిల్, నాయి కోటి రామప్ప, సులుగంటి సత్యవ్రత్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్, కోశాధికారి పోలీస్ సంతోష్ పాటిల్, జిల్లా సలహాదారు అనిమిశెట్టి జయప్రకాశ్, గండిగా రాజు, సిద్దన్న పాటిల్, మాజీ మున్సిపల్ చైర్మెన్ అపర్ణ పాటిల్, యువజన అధ్యక్షులు బుగ్గన్న గారి మల్లికార్జున్, ప్రశాంత్ పాటిల్, యువజన ప్రధాన కార్యదర్శి నవీన్ రామోజీ, సంగారెడ్డి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల శివకుమార్, అరుణ కౌలాస్, మహిళా అధ్యక్షురాలు పట్లోళ్ల అరుణ, కార్యదర్శి గొర్రెగట్టు శారద తదితరులు పాల్గొన్నారు.

